విశాలాంధ్ర అనంతపురం
www.visalaandhra.com
కర్నూలు, శనివారం 17, జూన్ 2023

సమస్యల పరిష్కారం కోసం ఉద్యమించండి

విశాలాంధ్రబ్యూరో - అనంతపురం : భవన నిర్మాణ కార్మికుల సమస్యలు వెంటనే పరిష్కరించాలని సంక్షేమ బోర్డును పునరుద్ధరించాలని ఏఐటి యుసి అనుబంధం ఆంధ్ర ప్రదేశ్ భవన నిర్మాణ కార్మికుల సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి శ్రీనివాస్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈమేరకు శుక్రవారం పలువురు కార్మికులతో కలసి జూన్ 20 న చేపట్టిన చలో విజయవాడ కరపత్రాలను విడుదల చేశారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ మాట్లాడుతూ రాష్ట్రంలో భవనిర్మాణ సంక్షేమ బోర్డును పునరుద్ధరించాలని పెండింగ్ లో ఉన్న క్లైములకు వెంటనే నిధులు మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. 2007లో దివంగత ముఖ్యమంత్రి వైయస్ రాజశేఖర్ రెడ్డి భవన నిర్మాణ కార్మికులను ఆదుకునేందు కు భవన నిర్మాణ సంక్షేమ బోర్డును ఏర్పాటు చేశాడని గుర్తు చేశారు. సంక్షేమ బోర్డులో రాష్ట్ర వ్యాప్తంగా 22 లక్షల మంది కార్మికులు నమోదు చేయించుకుని గుర్తింపు కార్డుల ద్వారా సంక్షేమ ఫలాలు అనుభవించే వారన్నారని గుర్తుకు తెచ్చారు. అయితే ఇప్పటి ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి అధికారం చేపట్టిన అనంతరం ఇప్పటివరకు సుమారు 32వేల పైచిలుకు క్లైములు పెండింగ్లో ఉన్నాయని అసహనం వ్యక్తం చేశారు. దీంతో కార్మికులు ఆర్థికంగా అనేక ఇబ్బందులు ఎదుర్కొంటునారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం భవన నిర్మాణ కార్మికుల పట్ల సానుకూలంగా స్పందించి పెండింగులో ఉన్న క్లెయిములకు సంబంధించిన నిధులను వెంటనే మంజూరుచేయాలని డిమాండ్ చేశారు. కార్మికుల సంక్షేమం కోసం సభ్యత్వ రూపంలో, యజమాని నుండి సెస్ రూపంలో వసూలు చేయబడిన కోట్ల రూపాయలను భవన నిర్మాణ కార్మికుల సంక్షేమం కోసమే ఖర్చు పెట్టాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం సంక్షేమ బోర్డు నుండి పవర్ ఫైనాన్స్ పేరుతో కార్పొరేషన్లకు దారి మళ్లించిన నిధులను వెంటనే బోర్డులో జమ చేయాలన్నారు. ప్రభుత్వ స్కీములు, పథకాలతో పాటు కార్మిక సంక్షేమ బోర్డును పటిష్టంగా అమలు చేయాలని పెండింగులో ఉన్న 32 వేల క్లైములు వెంటనే పరిష్కరించాలన్నారు. 55 సంవత్సరాలు నిండిన కార్మికులకు ఐదువేల రూపాయలు పెన్షన్ మంజూరు చేయడంతో పాటు రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల తీసుకొచ్చిన వివాహ కానుకకు సంబంధించి లేబర్ కార్డు ఉన్న ప్రతి కార్మిక కుమార్తెకు వివాహాలకు లేబర్ డిపార్ట్మెంట్ ద్వారా విద్యార్హతతో సంబంధం లేకుండా 40 వేల రూపాయలు ఇచ్చేలా ప్రకటించాలన్నారు. నూతనంగా సంక్షేమ కార్డుల కోసం దరఖాస్తు చేసుకున్న కార్మికులకు వెంటనే సంక్షేమ కార్డులు ఇవ్వాలన్నారు. లేనిపక్షంలో జూన్ 20న చలో విజయవాడను జయప్రదం చేసి కార్మికులకు న్యాయం జరిగేంత వరకు పోరాడుతామన్నారు. ఈ కార్యక్రమంలో ఏపీ బిల్డింగ్ అండ్ కన్స్ట్రక్షన్ వర్కర్స్ యూనియన్ సభ్యులు రాము, దుర్గ, రాందాసు, రంగా, విజయ్, వెంకటేష్, భాష తదితరులు పాల్గొన్నారు.

విద్యుత్ చార్జీలు, ట్రూఆప్ చార్జీలు, స్మార్ట్ మీటర్లను వ్యతిరేకించండి



విశాలాంధ్ర బ్యూరో-అనంతపురం : రాష్ట్ర ప్రభుత్వం పెంచిన విద్యుత్ చార్జీలు, ట్రూ అప్ చార్జీలు, స్మార్ట్ మీటర్ల ఏర్పాటును పూర్తిగా వ్యతిరేకిస్తూ జిల్లా వ్యాప్తంగా నిరసనలు,ఆందోళన కార్యక్రమాలు, రౌండ్ టేబుల్ సమావేశాలు నిర్వహించాలని సీపీఐ జిల్లా కార్యదర్శి జాఫర్ ఆపార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. ఈ మేరకు శుక్రవారం మీడియాకు ఓ ప్రకటన విడుదల చేశారు. రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి పెంచిన విద్యుత్ చార్జీలు, ట్రూ అప్ చార్జీలు, స్మార్ట్ మీటర్లకు వ్యతిరేకంగా ఈ నెల 20 నుండి 25 వరకు అన్ని మండల నియోజకవర్గ, జిల్లా స్థాయిలో రౌండ్ టేబుల్ సమావేశాలు, చర్చా వేదికలు, సదస్సులు నిర్వహించా లని సీపీఐ రాష్ట్ర నాయకత్వం పిలుపు నివ్వడం జరిగిందన్నారు. అన్ని వామపక్ష పార్టీలు, ప్రజా సంఘాలను కూడ గట్టుకొని పెద్ద ఎత్తున ఈ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలన్నారు. ఈనేపథ్యంలో 23న అన్ని మండల ,నియోజకవర్గ కేంద్రాల్లో జిల్లాస్థాయి రౌండ్ టేబుల్ సమావేశాలు నిర్వహించాలని సీపీఐ జిల్లా కార్యదర్శి జాఫర్ ఆపార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు.

ప్రకృతి సంపదను కొల్లగొట్టి వందల కోట్ల దండుకోలేదా?

విశాలాంధ్ర - రాయదుర్గం రూరల్ : గత టిడిపి పాలనలో రాయదుర్గం నియోజకవర్గంలో ఇసుక, మట్టి అయిన ప్రకృతి సంపదను కొల్లగొట్టి వందలకోట్ల దండుకున్నారని, మీ అవినీతి భాగవతాన్ని అప్పటి సొంత పత్రికలో కథనాలు వెలవడింది నిజం కాదా అని మార్కెట్ యార్డ్ చైర్మన్ భోజరాజు నాయక్ మాజీ మంత్రి కాలువ అవినీతిని ఎండగట్టారు. రాయదుర్గం పట్టణంలోని అతిథి గృహం నందు శుక్రవారం మార్కెట్ యార్డ్ చైర్మన్ విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. ఆయన మాట్లాడుతూ ఎమ్మెల్యేగా, ప్రభుత్వ విప్, మంత్రిగా ఉండి కార్యకర్తల స్థాయి నుండి ఎమ్మెల్యే మంత్రుల వరకు అన్ని రంగాలలో అవినీతికి పాల్పడినారని తెలియజేశారు. గత టీడిపి పాలనలో మేనిఫెస్టోలో చెప్పిన పథకాలను ఒక్కటైనా అమలు జరిపారా,ఇప్పుడు ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి ఎన్నికల ముందు చెప్పిన మాట ప్రకారం నవరత్నాలలో భాగంగా అన్ని సంక్షేమపథకాలను ప్రవేశపెట్టింది వాస్తవంకాదా అని ప్రశ్నించారు. ఈ నాలుగేళ్లలో పార్టీలకు కులాలకు అతీతంగా సంక్షేమ ఫలాలు అందించిన ఘనత ముఖ్యమంత్రి జగన్ కతక్కుతుందని తెలిపారు. గత టిడిపి పాలనలో మీ అవినీతినిఓర్చుకోలేక గతంలో జరిగిన ఎన్నికలలో రాష్ట్ర వ్యాప్తంగా ప్రజలు తగిన బుద్ధి చెప్పి అధికారం లేకుండా చేశారని ఈ సందర్భంగా తెలియజేశారు. మునిసిపల్ వైస్ చైర్మన్ శ్రీనివాస్‌యాదవ్,పట్టణ అధ్యక్షుడు ముస్తాక్, రాళ్ల తిమ్మారెడ్డి, కౌన్సిలర్లు డిష్ గోవిందు, వన్నూరు స్వామి,గోరంట్ల సత్తి తదితర వైసీపీ నాయకులు పాల్గొన్నారు.

టీడీపీ రాష్ట్ర సాధికారిక కమిటీలో గోపాల్‌కు చోటు

విశాలాంధ్ర-బొమ్మనహాళ్ : టీడీపీ రాష్ట్ర సాధికారిక కమిటీలో బొమ్మనహాళ్ మండలం బొల్లన గుడ్డం మాజీ ఎంపీటీసీ, టీడీపీ యువనాయకుడు కుమ్మరి గోపాలు చోటు దక్కింది. టీడీపీ రాష్ట్ర సాధి కారిక సభ్యుల నియామకం జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబు నాయుడు నియమించారని, అందులో బొమ్మనహాళ్ మండలం బొల్లనగుడ్డం గ్రామానికి చెందిన గోపాల్ను శాలివాహన కమిటీలో ఎంపిక చేయడం హర్షణీయమనిమండల కన్వీనర్ బలరామిరెడ్డి అన్నారు. గోపాల్ ఎంపిక కావడం పట్ల తెలుగురైతు రాష్ట్ర ఉపాధ్యక్షులు కొండాపురం కేశ వరెడ్డి, సింగిల్ విండో మాజీ అధ్యక్షులు కొత్తపల్లి మల్లికార్జున, తెలుగురైతు నియోజకవర్గ అధ్యక్షులు యర్రగుంట్ల వెంకటేశులు, క్లస్టర్ కన్వీనర్ ధనుంజయలు అభినందించారు.రాష్ట్ర బీసీ సాధికార సమితిలో చోటు కల్పించడం తెలుగుదేశం పార్టీ అధినేత చంద్రబాబు నాయుడుకి, టీడీపీ జిల్లా అధ్యక్షులు కాలవ శ్రీనివాసులుకి ధన్యవాదాలు అని టీడీపీ అభివృద్ధి కోసం కృషి చేస్తానని గోపాల్ అన్నారు.

విద్యార్థులకు టిసి కావాలంటే ఎమ్మార్వో, ఎంఆర్‌సి ఆఫీస్‌లకు పోవాలా?

విశాలాంధ్ర - కణేకల్లు : కనేకల్ మండలం పరిధిలో ఎన్. హనుమాపురం ప్రభుత్వ ఎంపీయుపి స్కూల్‌లో పని చేస్తున్న ఉపాధ్యాయులు మీ పిల్లలకు టిసి కావాలంటే కనేకల్ ఎమ్మార్వో ఆఫీస్, ఎంఆర్‌సిలో దొరుకుతాయని పేర్కొంటున్నారని, పిల్లల తల్లిదండ్రులు చెప్పిన వివరాల మేరకు మూడు రోజుల నుండి ట్రాన్స్ఫర్ సర్టిఫికెట్ కోసం ఉదయం రండి, మధ్యాహ్నం రండి అని స్కూల్ చుట్టూ తిప్పుతూ ఉన్నారని తమ ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మీ పిల్లలకు టీసీ ఇవ్వము, మా పాఠశాలలో పిల్లల సంఖ్య, స్ట్రెంత్ తగ్గుతుందని ప్రలోభానికి గురి చేశారు. టీసీ ఎందుకు తీసుకుంటారు అని అడగగా తండ్రి చెప్పిన సమాధానం మా పాప ఏడో తరగతి ఏడో ఎక్కమురావని, ఎనిమిదో తరగతి పాపకు ఎనిమిదవ ఎక్కములు రావని, ఒక్క మాటలో చెప్పాలంటే, ఇక్కడ చదువు బాగాలేదని తల్లితండ్రులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అందుకోసమే అయినా విద్య హక్కు చట్టం పరిధిలో ఉన్నామని మరిచి జగనన్న పిల్లలకు, బడులకు, మరి విద్య వ్యవస్థకు ఇంత ప్రాధాన్యత ఇస్తున్న మనం మాత్రం నిమ్మచెట్టుకు నీరెత్తినట్టు వ్యవహరించడం సరైన విధానం కాదని, విద్య వ్యవస్థ అధికారులు గమనించాలని, ఇలాంటి పని చేయడం విద్య వ్యవస్థకు మచ్చేనని గుర్తుంచుకోవాలి, ఇలాంటిది పునరుత్తాంత కాకుండా చూడాలని విద్య శాఖను ప్రజలు ప్రశ్నిస్తున్నారు.

రోడ్డు ప్రమాదంలో కానిస్టేబుల్‌కు గాయాలు

విశాలాంధ్ర-విడపనకల్లు : మండల పరిధిలోని ఉండబండ గ్రామ సమీపంలో వీరభద్ర స్వామి దేవస్థాన సమీపంలో రోడ్డు ప్రమాదం జరిగింది. రెండు ద్విచక్ర వాహనాలు ఢీకొన్న ఘటనలో పాల్తూరు పోలీస్ స్టేషన్‌లో విధులు నిర్వహిస్తున్న చంద్రమోహన్ తీవ్రంగా గాయాలయ్యాయి. స్థానికులు హుటాహుటిన ఉరవకొండ ప్రభుత్వాసుపత్రికి తీసుకువెళ్లారు. అక్కడ ప్రథమ చికిత్స నిమిత్తం మెరుగైన చికిత్స కోసం అనంతపురం జిల్లా కేంద్రానికి తీసుకుని వెళ్లారు. ప్రస్తుతంకిమ్స్ సవేరా హాస్పిటల్ నందు చికిత్స పొందుతూ వున్నారు.

భక్తిశ్రద్ధలతో గోపుర కలస ప్రతిష్టాపన

విశాలాంధ్ర-బొమ్మనహాళ్ : మండలంలోని గోవిందవాడ గ్రామంలో కురుబ కుల సోదరుల ఆ ట్లేలా గోత్రం కు చెందిన కురుబ సోదరులు ఆరాధ దైవంగా కొలిచే నాగలింగేశ్వర స్వామి దేవాలయంలో నూతనంగా నిర్మించిన ఆలయ గోపురానికి శుక్రవారం భక్తిశ్రద్ధలతో గోపు ర కలస ప్రతిష్టాపన చేశారు.నాగలింగేశ్వర స్వామి ఆలయంలో బీరప్ప దేవుళ్లకు ప్రత్యేకంగా పూలతో అలంకరించి పుష్పాలంకరణ, ఆకు పూజ, పంచామృత అభిషేకం, ప్రత్యేక పూజలు నిర్వహించి వేద పండితుల ద్వారా హోమాలు నిర్వహించారు. పెనుగొండ మాజీ శాసనసభ్యులు బి కే పార్థసారధి, అనంతపురం జిల్లా కురుబ సంఘ అధ్యక్షులు రాజహంస శ్రీనివాసులు,అనంతపురం కనకదాసు కళ్యాణ మండపం అధ్యక్షుడు కొనకొండ్ల రాజేష్ తదితరులు పాల్గొని ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ కమిటీ సభ్యు లు వారికి పూలమాలలుశాలువాలతో ఘనంగా సత్కరించారు.పుల్లంపల్లి అశ్వర్థ, నీళ్లపాలరాజు,గోపాల్, కురుబ కుల సోదరులు పాల్గొన్నారు.

టిబిడ్యామ్ పై అక్రమంగా నిర్మిస్తున్న ప్రాజెక్టును నిలిపివేయాలి

విశాలాంధ్ర - ఆత్మకూరు : కర్ణాటక ప్రభుత్వం అక్రమంగా నిర్మిస్తున్న అప్పర్ భద్ర నవళి ప్రాజెక్టులను ఎట్టి పరిస్థితుల్లోనూ జరగనివ్వమని సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి సి.మల్లికార్జున హెచ్చరించారు. ఆత్మకూరు మండలంలోని తలపూరు, రైతు గర్జన మల్లికార్జున ప్రారంభించారు, వడ్డీపల్లి, మదిగుబ్బ, సనప, తోపుదుర్తి, గ్రామంలో కార్యక్రమానికి మండల కార్యదర్శి సనప నీళ్ళపాల రామక్రిష్ణ అధ్యక్షత వహించారు. సీపీఐ జిల్లా సహాయ కార్యదర్శి మల్లికార్జున మాట్లాడుతూ...తుంగభద్ర డ్యామ్ నుంచి హెచ్ ఎల్ సి ఆధునికరణ పనులు చేపట్టి 5500 క్యూసెక్కులు నీటి నుండి 10000 క్యూసెక్కులు నీటి ప్రవాహాన్ని పెంచాలని డిమాండ్ చేశారు. అప్రభద్ర నవలి నిర్మాణాలు జరిగితే అనంతపురం జిల్లాకు చుక్క నీరు కూడా అందదని ఈ ప్రాంత రైతులకు పంటలు పండక మరీ దుర్భిక్ష పరిస్థితులులి లిఏర్పడతాయన్నారు. ఈనెల 21న అనంతపురం జిల్లా కలెక్టరేట్ కార్యాలయం వద్ద నిర్వహించే రైతు గర్జన సభకు రైతులు పెద్ద ఎత్తున హాజర రావాలని కోరారు ఈ కార్యక్ర మంలో రాప్తాడు నియోజకవర్గం కార్యదర్శి రామకృష్ణ సహాయ కార్యదర్శిలు నాగరాజు శ్రీకాంత్, రాప్తాడు మండల కార్యదర్శ రవీంద్ర కనగానపల్లిమండల కార్యదర్శి,ఎం. బాలరాజు,ఆత్మకూరు మండల సహాయ కార్య దర్శి శివ, రైతు సంఘం నియోజకవర్గ కార్యదర్శి వెంకటనారాయణ, చలపతి, నాగేష్, ఏఐవైఎఫ్ నియోజకవర్గ కార్యదర్శిధనుంజయ, మహిళా సంఘం నియోజకవర్గ కార్యదర్శి శారద, శాఖ కార్యదర్శులు అక్కులన్న రెడ్డప్ప, వెంకటేష్ ,తీరుపల్ నాయక్ గోవిందు, ఓబులేష్, నారాయణమ్మ, లక్ష్మీదేవి,గోపాల్ నాయుక్, తాతయ్య, మస్తాను, ఈశ్వరయ్య, పాల్గొన్నారు.

రాప్తాడు : కర్ణాటక ప్రభుత్వం అక్రమంగా నిర్మిస్తున్న అప్పర భద్ర నవళి ప్రాజెక్టుల నిర్మాణాలను అడ్డుకుంటామని సీపీఐ జిల్లా సహాయ కార్యదర్శి చిరుతల మల్లికార్జున హెచ్చరించారు. అనంతపురం రూరల్ మండలం కామారపల్లి గ్రామంలో రైతు గర్జన ప్రచారజాతను ప్రారంభించగా మండల కార్యదర్శి రమేష్ ఆధ్వర్యంలో నిర్వహించారు. మల్లికార్జున మాట్లాడుతూ తుంగభద్ర డ్యాం నుంచి హెచ్ ఎల్ సి ఆధునికరణ పనులు చేపట్టి 5500 క్యూసెక్కులు నీటి నుండి 10000 క్యూసెక్కులు నీటి ప్రవాహాన్ని పెంచాలని డిమాండ్ చేశారు. అప్పర్ భద్ర, నవలి నిర్మాణాలు జరిగితే అనంతపురం జిల్లాకు చుక్క నీరు కూడా అందదని, దీంతో ఈ ప్రాంత రైతులకు పంటలు పండక దుర్భిక్ష పరిస్థితులు ఏర్పడతాయన్నారు. ఈనెల 21న అనంతపురం జిల్లా కలెక్టరేట్ కార్యాలయం వద్ద నిర్వహించనున్న రైతు గర్జన సభకు రైతులు పెద్ద ఎత్తున హాజరు రావాలని పిలుపు నిచ్చారు. ఈ కార్యక్రమంలో రాప్తాడు నియోజకవర్గం కార్యదర్శి రామకృష్ణ, సహాయ కార్యదర్శులు సాకే నాగరాజు,శ్రీకాంత్,రాప్తాడుమండల కార్యదర్శ రవీంద్ర, రైతు సంఘం నియోజకవర్గ కార్యదర్శి వెంకట నారాయణ, చలపతి, నగేష్, ఏఐవైఎఫ్ నియోజకవర్గ కార్యదర్శి ధనుంజయ, మహిళా సంఘం నియోజకవర్గ కార్యదర్శి గౌని శారద, శాఖ కార్యదర్శులు అక్కులన్న, రెడ్డప్ప, వెంకటేష్, తిరుపాల్ నాయక్ పాల్గొన్నారు.

బుక్కరాయసంద్రం : టిబిడ్యామ్ పైఎగువ ప్రాంతంలో అక్రమంగా నిర్మిస్తున్న ప్రాజెక్టును నిలుపుదల చేయాలని అని సీపీఐ జిల్లా సహాయ కార్యదర్శి పి.నారాయణస్వామి పేర్కొన్నారు. అనంతపురం జిల్లా రైతుల జీవనాడ ప్రాజెక్టులకు నిధులురాబట్టడములో పాలకులువైఫల్యం చెందారని, నీటి సాధనకై రైతు గర్జన జీపుజాతా కార్యక్రమం బుక్కరాయ సముద్ర మండల కార్యదర్శి కె.మర్రి స్వామి అధ్యక్షతన ఏడవ వరోజు మండల కేంద్రం నుండి రైతుగర్జను సీపీఐ జిల్లా సహాయకార్యదర్శి పి.నారాయణస్వామి, శింగన మల నియోజకవర్గ కార్యదర్శి టి.నారాయణస్వామి ప్రారంభించారు. ఆయన మాట్లాడుతూ గత నాల్గు సంవత్సరాలుగా ప్రాజెక్టులకు ఒక్క రూపాయి కూడ ఖర్చు పెట్టక పోవడం దురదృష్టకరమని అన్నారు. దుర్భిక్ష ప్రాంతాలైన బళ్ళారి, అనంతపురం,కర్నూలు,కడప ప్రజలు అక్రమ అప్పర్ భద్ర, నవలి ప్రాజెక్టుల నిర్మాణం అపాలని రైతులుపెద్దఎత్తున ఉద్యమించాల్సించిన అవసరముందనితుంగభద్ర డ్యాంనుండి 32టియంసిలు నీరు అనంత పురం జిల్లాకు రావాల్సింది. కాని హెచ్ఎల్ సిని ఆధునీకీకరించనందున మనకు అందాల్సిన వాటా కూడా అందకుండా పోతోందన్నారు, హెచ్ ఎల్ సిఅయి కట్టుకు జరుగుతున్న అన్యా యాన్ని రాష్ట్రప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లే విధంగా రైతులు ఉద్యమించాలన్నారు. వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ డి. పెద్దయ్య, రైతుసంఘం జిల్లా ఉపాధ్యక్షులు. బి.రామ కృష్ణ, శింగనమల మండల కార్యదర్శి తరిమెల రామాంజనేయులు, వ్యవ సాయ కార్మిక సంఘం నియోజకవర్గ కార్యదర్శి శ్రీనివాసులు,బుక్కరాయ సముద్రం మండలకార్యవర్గసభ్యులువెంకటశ్రీనివాసురావు,భాస్కర్,నాగేంద్రపాల్గొన్నారు.

శింగనమల : అనంతపురం జిల్లా రైతుల జీవనాడి ప్రాజెక్టులకు నిధులు రాబట్టడములో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు విఫలమయ్యాయని, నీటి సాధనకై రైతు గర్జన జీపుజాతా కార్యక్రమం బుక్కరాయసముద్రం మండల కార్యదర్శి మర్రిస్వామి అధ్యక్షతన జరిగింది. ఏడవ వరోజు బుక్కరాయసముద్రం మండల కేంద్రం నుండి రైతుగర్జన ప్రచార జాతా ప్రారంభమైంది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా సీపీఐ జిల్లా సహాయకార్యదర్శి పి.నారాయణ స్వామి, శింగనమల నియోజకవర్గ కార్యదర్శి టి.నారాయణస్వాములు పాల్గొన్నారు. అనంతరం వారు మాట్లాడుతూ గత నాలుగు సంవత్సరాలుగా ప్రాజెక్టులకు ఒక్కరూపాయి కూడ ఖర్చు పెట్టక పోవడం పాలకుల నిదర్శనానికి అద్దం పడుతోందన్నారు. రైతు దేశానికి వెన్నెముక వంటి వాడని నాడు ప్రగల్భాలు పలికి నేడు రైతు నోట్లో మట్టి కొడుతుందన్నారు. హెచ్ ఎల్ సి అయికట్టుకు జరుగుతున్న అన్యాయాన్ని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల దృష్టికి తీసుకెళ్లే విధంగా రైతులు ఉద్యమించాలని, రైతులందరు ఎక్కడికక్కడ అందోళనలు ఉధృతం చేసి రైతుల హక్కులను కాపాడుకునేందుకు రైతుగర్జన జాతాలో రైతులందరు పాల్గోనాలని పిలుపునిచ్చారు. హంద్రీనీవా కాలువకు 5500క్యూసెక్కుల నుండి 10000వేల క్యూసెక్కులు సామర్థ్యం పెంచాలని, అప్పర్ భద్ర, నవలి, ప్రాజెక్టులను వెంటనే నిలుపుదల రాయల సీమను ఎడారి ప్రాంతంకాకుండా పాలక ప్రభుత్వాలు కాపాడాలని, పండించిన పంటలకు గిట్టుబాటు ధరకల్పించాలని, పంటనష్టపరిహారం, పంటబుణాలు మాఫీ చేయాలని, హెచ్ ఎల్ సి కాలువ గండ్లుపడి, వంతెనలు కూలిపోయి కాలువలు శిదిలా వస్థకు చేరి నీటీ ప్రవాహం ప్రతిసంవత్సరం తగ్గుతున్నదని,తక్షణమే కాలువలు అధునుకీకరణచే యాలని డిమాండ్ చేశారు. బుక్కరాయసముద్రం, సిద్ధరాంపురం, దండువారిపల్లి, ఏడావులపర్తి, ఓబుళాపురం, కొండాపురం, రేకలకుంట, దయ్యాలకుంటపల్లి, వెంకటా పురం, చెన్నంపల్లి, బొమ్మలాటపల్లి, సంజీవపురం, కెకె ఆగ్రహారం, అమ్మవారిపేట గ్రామాలలో ప్రచారజాత నిర్వహిం చారు. ఈనెల21వ తేదిన అనంతపురం కలెక్టరేట్ కార్యాలయ వద్ద జరిగే ధర్నాకు రైతులందరూ పెద్ద ఎత్తున తరలి రావాలని పిలుపునిచ్చారు. వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ డి.పెద్దయ్య, రైతుసంఘం జిల్లా ఉపాధ్యక్షులు బి.రామకృష్ణ, శింగనమల మండల కార్యదర్శి తరిమెల రామాంజనేయులు, వ్యవ సాయ కార్మిక సంఘం నియోజకవర్గ కార్యదర్శి శ్రీనివాసులు, బుక్కరాయసముద్రం మండలకార్యవర్గసభ్యులువెంకటశ్రీనివాసురావు,భాస్కర్,నాగేంద్రపాల్గొన్నారు.

పేద విద్యార్థి ఉన్నత విద్యను అభ్యసించాలన్నదే సీఎం జగనన్న లక్ష్యం

విశాలాంధ్ర - కళ్యాణదుర్గం : కళ్యాణదుర్గం పట్టణంలోని మార్కెట్ యార్డు ఆవరణంలో జగనన్న ఆణిముత్యాలు, జగనన్న విద్యాకానుక నియోజకవర్గ స్థాయి అవార్డుల ప్రధానోత్సవ కార్యక్రమం శుక్రవారం జరిగింది. ప్రభుత్వ పాఠశాలలు, జూనియర్ కళాశాలల్లో పదో తరగతి, ఇంటర్ చదివి ఫలితాల్లో ప్రతిభ చాటిన విద్యార్థులకు నగదు పురస్కారాలును అందించి వారి తల్లిదండ్రులును రాష్ట్ర శిశు సంక్షేమ శాఖ మంత్రి ఉషశ్రీ చరణ్ సన్మానించి అవార్డులును అందజేశారు. అనంతరం విద్యార్థులకు జగనన్న విద్యాకానుకను కిట్లను పంపిణీ చేశారు. మంత్రి మాట్లాడుతూ విద్యార్థులను ప్రోత్సహించేందుకే జగనన్న ఆణిముత్యాలు కార్యక్రమాన్ని తీసుకొచ్చామన్నారు. ప్రతి విద్యార్థి ఉన్నత విద్యను అభ్యసించాలన్న లక్ష్యంతోనే సీఎం జగన్మోహన్ రెడ్డి రాష్ట్రంలో విద్యా రంగంలో అనేక మార్పులు తీసుకొచ్చారన్నారు. ప్రతి ఒక్కరూ నాణ్యమైన విద్యను అభ్యసించి జీవితంలో మంచి ఉన్నతమైన స్థాయికి ఎదగాలని కోరుకున్నారు. ఆర్డీవో నిశాంత్ రెడ్డి, ప్రజా ప్రతినిధులు, అధికారులు పలు పాఠశాలల నుంచి విద్యార్థులు హాజరయ్యారు.

మంత్రి ని కలిసిన వైకాపా నాయకులు

విశాలాంధ్ర-విడపనకల్లు : ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి గుమ్మనూరు జయరాంను శుక్రవారం విడపనకల్లు మండల పెంచులపాడు, హావళిగి గ్రామల సర్పంచులు కేశన్న, రఘురాం, వైస్ ఎంపిపి భీంరాం, ఆలూరు నియోజకవర్గం మంత్రి స్వగృహంలో కలిసి పలు సమస్యలను మంత్రి దృష్టికి తీసుకెళ్లారు. ఆయన సానుకూలంగా స్పందించి ఉన్నతాధికారులు మాట్లాడి పరిష్కారం చేస్తానని తెలిపారు.

జగన్‌కు షాక్ ఇచ్చే రోజులు దగ్గర పడ్డాయ్

విశాలాంధ్రబ్యూరో - అనంతపురం : రాష్ట్రంలో విద్యుత్ చార్జీలు విపరీ తంగా పెంచిన సీఎం జగన్‌కు ప్రజలు ఓటుతో షాక్ ఇచ్చేందుకు సిద్ధంగా ఉన్నారని సీపీఐ నగర కార్యదర్శి శ్రీరాములు విమర్శించారు. పెంచిన విద్యుత్ చార్జీలను తగ్గించాలని డిమాండ్ చేస్తూ సీపీఐ నగర సమితి ఆధ్వర్య ంలో ఆపార్టీ శ్రేణులు జిల్లా కేంద్రంలోని టవర్ క్లాక్ సర్కిల్ లో శుక్రవారం వినూత్న రీతిలో నిరసన కార్యక్రమం చేపట్టారు. ముందుగా టివి, ఎయిర్ కూలర్, వాషింగ్ మిషన్, మిక్సి, టేబుల్ ఫ్యాన్లు తదితర విద్యుత్ తో పని చేసే ఎలక్ట్రిక్ పరికరాలను నడిరోడ్డుపై ఉంచి వేద బ్రాహ్మణుడితో ప్రత్యేక పూజలు చేయించారు. అనంతరం ఆయా పరికరాలను ఎత్తుకొని టవర్ క్లాక్ చుట్టూ ప్రదర్శన చేశారు. పెరిగే ధరలకు హద్దే లేదు, పెంచే వాడికి బుద్దే లేదంటూ నినాదాలు చేస్తూ సీఎం జగన్ గోవిందా గోవింద అంటూ వ్యంగంగా మంత్రాలు చదివారు. శ్రీరాములు మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్య మంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి నాలుగేళ్లుగా నిత్యావసరాలను విపరీతంగా పెంచుతూ ప్రజలపై 40 వేల నుండి 50 వేల కోట్ల రూపాయలు భారం మోపాడని ఘాటైన వ్యాఖ్యలు చేశారు. తాను అధికారంలోకి వస్తే 2వందల యూనిట్ల వరకు విద్యుత్ ను ఉచితంగా ఇస్తానని ఎన్నికల ముందు పాదయాత్రలో చెప్పిన వైఎస్ జగన్ నేడు మాట తప్పి మడమ తిప్పాడని గుర్తు చేశారు. టిడిపి హయంలో వైసీపీ అధినేత వైఎస్ జగన్ బహిరంగ సభలో విద్యుత్ బిల్లులు చూపించి బాదుడే బాదుడు అంటూ విమర్శించా డని అయితే ఆయనే నేడు సీఎం గా విద్యుత్ చార్జీలు పెంచి ప్రజల నెత్తిన గుదిబండగా మారాడని మండిపడ్డారు. పేదోడికి 2 వందల యూనిట్ల వరకు విద్యుత్‌ను ఉచితంగా ఇస్తానని హామీ ఇచ్చిన సీఎం జగన్ అర్ధసెంటు ఇంటికి 9వందల రూపాయలు కరెంటు బిల్లు పంపించాడని తూర్పారబట్టారు. నగరంలోని ఫెర్రర్ కాలనీలో కేవలం అర్ధసెంటు ఇంటిలో ఉండాలంటే ఉక్కపోత బయటకొస్తే మండేఎండలని ఆవేదన వ్యక్తంచేశారు. ఇలాంటి పరిస్థితుల్లో ఒక్క ఫ్యాన్ స్విచ్ వేసుకున్న పాపానికి సీఎం జగన్ పేదోడి మీద వందల నుండి వేల దాకా విద్యుత్ బిల్లులు బాదుతున్నాడని ఏకరువు పెట్టారు. సీపీఐ నగర సహాయ కార్యదర్శి రమణ మట్లాడుతూ సీఎం జగన్‌అధికారంలోకి వచ్చాక నిత్యావసర వస్తువుల ధరలు విపరీతంగా పెరిగాయని అసహనం వ్యక్తం చేశారు.సీపీఐ నగర సహాయ కార్యదర్శులు రమణ, అల్లిపీర, ఏఐవైఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి సంతోష్ కుమార్, సీపీఐ నగర కార్యవర్గ సభ్యులు ఈశ్వరయ్య, గాదిలింగ,మున్నా, విజయలక్ష్మి, కృష్ణుడు, మహిళాసమాఖ్య జానకి,కుర్షిదఅనుబంధసంఘాల నాయకులుకార్యకర్తలు పాల్గొన్నారు.

బాధిత కుటుంబానికి చేయూత

విశాలాంధ్ర - కళ్యాణదుర్గం టౌన్ : కళ్యాణదుర్గం పట్టణంలో అనారోగ్యానికి గురై ఇబ్బందులు పడుతున్న కుటుంబానికి వివేకానంద విద్యాసంస్థల అధినేత సునీత సంగప్ప చేయూత నందించారు. శుక్రవారం నాయి బ్రాహ్మణ కుటుంబానికి చెందిన శ్రీనివాసులు కులవృత్తితో జీవనం సాగించేవాడని, గత కొంతకాలంగా అనారోగ్యానికి గురై గుండె ఆపరేషన్ చేయించుకుని, ఇబ్బందులలో ఉన్న శ్రీనివాసులు కుటుంబానికి తమ వంతు సహాయంగా కుమారునికి పదవ తరగతి వరకు విద్యకు అయ్యే ఖర్చు రూ.5,000 నగదు, 50కేజీల బియ్యం అందజేశారు. రాబోవు రోజులో ఎలాంటి సహాయ సహకారాలు కావాలన్నా తమ వంతు సహాయ సహకారాలు అందజేస్తానని ఆ కుటుంబానికి భరోసా కల్పించారు.

ఎంపిడిఓ పై చర్యలు తీసుకోవాలి

విశాలాంధ్ర - కూడేరు : కూడేరు మండలంలో ఎంపీడీవోగా పని చేస్తున్న కమల్ భాషా పై చర్యలు తీసుకోవాలని వి హెచ్ పి ఎస్ రాష్ట్ర అధికార పెద్దన్న డిమాండ్ చేశారు. శుక్రవారం కూడేరులో ఆయన విలేకరులతో మాట్లాడుతూ ఎంపీడీవో పత్రికల స్వేచ్ఛను హరిస్తూ ఒకే పత్రికకు కొమ్ముకాస్తూ ప్రజలకు సమాచారం చేరకుండా పక్కదారి పట్టిస్తున్నాడని, ఆయన చేస్తున్న పనులపై తక్షణమే కలెక్టర్ ఒక కమిటీని నియమించి ఆయన విధులలో చేరినప్పటి నుండి నేటి వరకు చేసిన పనులపై విచారణ చేయించాలని, ఇటువంటి ఏకపక్ష నిర్ణయం గల అధికారి పత్రిక విలేకరులతో పాటు ప్రజల అభివృద్ధికి చాలా ఆటంకంగా ఉంటారని, ఇటువంటి అధికారిని తక్షణమే విధుల నుండి తొలగించి పత్రికల స్వేచ్ఛను మరియు ప్రజల అభివృద్ధిని కాపాడాలని వీహెచ్పీఎస్ రాష్ట్ర అధికార పెద్దన్న డిమాండ్ చేశారు. ఈ విషయమై కలెక్టర్కు, కమిషనర్‌కి పిర్యాదు చేస్తామన్నారు.

పారిశుద్ధ్య పనులు

విశాలాంధ్ర - బొమ్మనహాళ్ : మండలంలోని బొల్లనగుడ్డం గ్రామంలో శుక్రవారం గ్రామపంచాయతీ కార్యదర్శి లోకేష్ ఆధ్వర్యంలో గ్రామంలో పారిశుద్ధ్య పనులు చేపట్టారు. ట్యాంకులు శుభ్రపరిచారు. గ్రామంలో వీధుల గుండా నీటి నిల్వ ఉన్నచోట పారిశుద్ధ్య కార్మికుల చేత బ్లీచింగ్ పౌడర్ చల్లించారు. గ్రామ వీధుల్లో నీటిని బయటకు చల్లగుండ ఉండాలని, వీధిలో నీటి నిల్వ ఉంటే రోగాలు వస్తాయని, ప్రతి ఒక్కరూ పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలని ప్రజలకు సూచించారు. సర్పంచ్ గాదిలింగా, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

వైయస్ఆర్ బీమా అందజేత

విశాలాంధ్ర-డి. హీరేహాళ్ : మండలంలోని గోడిసిలపల్లి సచివాలయం పరిధిలో గల హరిజన రామప్ప గత ముదు రోజుల క్రితం అనారోగ్యరీత్యా ఆకస్మికంగా మృతి చెందారు. మృతుడు రామప్ప భార్య హరిజన తిప్పమ్మకు వైస్సార్ భీమా తక్షణ సహాయం క్రింద పది వేల రూపాయలను శుక్రవారం సర్పంచ్ రాళ్ల రామలక్ష్మి, జేసిఎస్ మండల సచివాలయ కన్వీనర్ రాళ్ల తిమ్మారెడ్డి చేతుల మీదుగా అందించారు. మృతుడి కుటుంబమునకు వైస్సార్ భీమా 1లక్ష రూపాయలు మంజూరు అవ్వగా మిగిలిన 90వేల రూపాయలు మృతుడి భార్య తిప్పమ్మ ఖాతాకు త్వరలో అందజేయ నున్నట్టు తెలిపారు. జిల్లా స్టిరింగ్ కమిటీ సభ్యులు పి. రవీంద్రనాథ్ రెడ్డి, సంక్షేమ సహాయకులు గౌస్ పీరా, వైస్సార్సీపీ శ్రేణులు,వాలంటీర్ పవన్‌కుమార్ పాల్గొన్నారు.

పంట నష్టపరిహారం, బీమా మంజూరు చేయాలి

విశాలాంధ్ర - ఉరవకొండ : పెండింగ్‌లో ఉన్న పంట నష్టపరిహారం, పంటల భీమా ను తక్షణమే రైతులకు అందించాలని కోరుతూ శుక్రవారం వజ్రకరూరు మండలంలోని చిన్న హోతూరు, గడే హోతూరు, గ్రామానికి చెందిన రైతులు ఆ గ్రామ సచివాలయ లోని అధికారులకు వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా రైతు సంఘం నాయకులు వీరుపాక్షి మాట్లాడుతూ ఖరీఫ్ సీజన్ ప్రారంభం అయిన దృష్ట్యా రైతుల యొక్క పంటలు పెట్టుబడి కోసం పెండింగ్ లో ఉన్న బీమా నష్టపరిహారాన్ని అందించి రైతులను ఆదుకోవాలని అన్నారు. మార్కెట్లో విచ్చడివిలుగా అమ్ముతున్న నకిలీ విత్తనాలు, ఎరువులును కూడా అరికట్టాలని విజ్ఞప్తి చేశారు. రైతులు సుధాకర్, బసవరాజు, రామస్వామి, రామకృష్ణ, షేక్షా రాకెట్లబుజ్జి పాల్గొన్నారు.

విద్యుత్ షాక్‌తో ఆవు మృతి

విశాలాంధ్ర-కళ్యాణదుర్గం టౌన్ : విద్యుత్ షాక్‌తో ఆవు మృతి చెందిన ఘటన శుక్రవారం చోటుచేసుకుంది. వివరాలిలా దేవాదుల కొండ గ్రామానికి చెందిన నరసింహులుకు చెందిన ఆవును తన వ్యవసాయ తోటలో షెడ్డులో కట్టేశాడు. అయితే అనివార్య కారణాల వల్ల షెడ్డుకు విద్యుత్ రావడంతో ఇనుప రాడ్లు ఆవుకు తగిలి అక్కడికక్కడే మృతి చెందింది. ఆవు విలువ సుమారు 70వేలకు పైబడి ఉంటుందని రైతు ఆవేదన వ్యక్తం చేస్తూ ప్రభుత్వం ఆదుకోవాలని విన్నవించుకున్నారు.

విశాలాంధ్ర శ్రీ సత్యసాయి
www.visalaandhra.com
కర్నూలు, శనివారం 17, జూన్ 2023

ఆదిత్య పాఠశాలను సీజ్ చేయండి

విశాలాంధ్ర-ధర్మవరం: పట్టణంలోని ఆదిత్య పాఠశాలలో సీజ్ చేయాలని కోరుతూ శుక్రవారం ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో ఆదిత్య పాఠశాల ముందు ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఏఐఎస్ఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు పోతలయ్య, నియోజకవర్గ అధ్యక్షులు శివ, జిల్లా కార్యవర్గ సభ్యులు జగదీష్, మాట్లాడుతూ ధర్మవరం పట్టణంలో ఉన్న ఆదిత్య పాఠశాల యాజమాన్యం వారు ప్రభుత్వానిబంధనలు తుంగలోకి ఇష్టానుసారంగా బుక్స్ యూనిఫామ్ అని, రకరకాల పేరుతో ఫీజులు వసూలు చేస్తున్నారని మండిపడ్డారు. అదేవిధంగా కనీసం ప్రభుత్వ నియమ నిబంధనలు పాటించకుండా పాఠశాలలో ఫీజులు ఎక్కువ శాతం వసూలు చేయడం జరుగు తున్నదని తెలిపారు. అదేవిధంగా ఆ యొక్క పాఠశాలలో కనీస విద్యార్థులకు ఆడుకోవడానికి సరైన ఆటస్థలం కూడా లేకపోవడం దారుణమన్నారు. అదేవిధంగా మరి ఒక పాఠశాలలో నోటీస్ బోర్డ్ నందు తరగతులు వారిగా విద్యార్థులు ఫీజు కట్టవలసిన వివరములు లేవని, నోటీసు బోర్డు లో తెలపకుండా విద్యార్థుల తల్లిదండ్రులు మభ్యపెట్టి వేలాది రూపాయలు ఫీజులు వసూలు చేస్తున్నారని తెలిపారు. కాబట్టి తక్షణమే పాఠశాలను సీజ్ చేసి విద్యార్థుల తల్లిదండ్రులకు భరోసాగా నిలవాలని అఖిల భారత విద్యార్థి సమైక్య ఏఐఎస్ఎఫ్ గా కోరుతున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ పట్టణ నాయకులు జయవర్ధన్, గణేష్, మహేష్, ఖలీల్ అహ్మద్,మురళి, అజయ్, నవీన్ పాల్గొన్నారు.

తాహసిల్దార్ పై న్యాయపోరాటం చేస్తాం

- న్యాయస్థానాలంటే గౌరవం లేదా
- పేదల భూమి పెద్దలకు ఎలా కట్టబెడతారు
- రెవెన్యూ అధికారుల తీరుపై ఆగ్రహం

విశాలాంధ్ర-లేపాక్షి: ఎన్నో సంవత్సరాలుగా పేదలు గుడిసెలు వేసుకుని జీవనం సాగిస్తుంటే అలాంటి భూమిపై హైకోర్టులో వ్యాజ్యం జరుగుతున్నప్పటికీ న్యాయస్థానాలంటే లెక్క లేకుండా రికార్డులలోని లోటుపాట్లు చూసి అక్రమ దారులకు ఎలా దోచిపెడతారని లేపాక్షి తాసిల్దార్ తీరుపై న్యాయపోరాటం చేస్తామని సిపిఐ మండల కార్యదర్శి శివప్ప ఆగ్రహం వ్యక్తం చేశారు. శుక్రవారం ఉదయం తాసిల్దార్ కార్యాలయంలో డిప్యూటీ తాసిల్దార్ కుమారస్వామి రెడ్డికి సిపిఐ నాయకులు వినతి పత్రం అందజేశారు. నాయకులు అధికారులతో మాట్లాడుతూ లేపాక్షి లోని సర్వే నంబర్ 455-2లో ఎకరా 15 సెంట్లు ప్రభుత్వ భూమిలో 2013 నుండి సిపిఐ ఆధ్వర్యంలో ఎన్ ఆర్ కాలనీగా ఏర్పాటు చేసి ఇల్లు లేని నిరుపేదలు గుడిసెలు వేసుకుని జీవనం సాగిస్తానన్నారు. ఆ పేదలకు పట్టాలు ఇవ్వాల్సిన తాసిల్దార్ హర్యానాకు చెందిన వ్యాపారస్తునికి ఎలా పట్టాదారు పాసుపుస్తకాలు ఇస్తారని ఆగ్రహించారు. వెంటనే వాటిని రికార్డుల నుండి తొలగించి పేదలకు వెంటనే పట్టాలు మంజూరు చేయాలని వారు డిమాండ్ చేశారు. లేనిపక్షంలో పెద్ద ఎత్తున ఉద్యమాలకు సిద్ధమవుడమే కాకుండా భూ అక్రమ దారుడు రెవెన్యూ అధికారులపై న్యాయపోరాటం చేస్తామని వారు హెచ్చరించారు. సీనియర్ నాయకుడు నారాయణరెడ్డి, సహాయ కార్యదర్శి గౌతమ్ కుమార్, శాఖ కార్యదర్శి బాలు పాల్గొన్నారు.

విలేకరిపై దాడి హేయమైన చర్య

విశాలాంధ్ర - సోమందేపల్లి : గోరంట్ల మండలానికి చెందిన సీమ వార్త అనంతపురం, సత్యసాయి ఉమ్మడి జిల్లాల సంపాదకుడును బీరే ఈశ్వర్ రాయల్ ఒక ప్రజా ప్రతినిధికి వ్యతిరేకంగా వార్తా కథనం ప్రచురించాడు అన్న దురుద్దేశంతో ఆ ప్రజాప్రతినిధి అనుచరులు గురువారం అతనిపై దాడి చేసిన ఘటనను ఖండిస్తూ సోమందేపల్లి పాత్రికేయులు శుక్రవారం స్థానిక తహసిల్దార్ కార్యాలయంలో డిప్యూటీ తాహసిల్దార్ శంకర్, సీనియర్ అసిస్టెంట్ సిద్దేశ్వర్ కు వినతి పత్రం అందించారు. ఈ సందర్భంగా పాత్రికేయులు మాట్లాడుతూ నేడు యదార్థ సంఘటనలను ప్రజలలోకి తీసుకువెళ్లి ఎటువంటి పారితోషకం ఆశించకుండా కేవలం సేవా దృక్పథంతో పనిచేస్తు నిజాలను నిర్భయంగా వెలికితీస్తున్న పాత్రికేయులపై దాడి చేయడం చాలా హేయమైన చర్య అని, ఇలాంటి ఘటనలు పునరావతం కాకుండా ఈ ఘటనకు కారకులైన వారు ఎంతటి వారైనా సంబంధిత అధికారులు వీరిని శిక్షించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సీనియర్ జర్నలిస్ట్ వార్త విలేఖరీ శ్రీనివాసులు, ఆంధ్రప్రభ వార్త సుధీర్ రెడ్డి, సీమ వార్త వాసు, ప్రజాశక్తి శ్రీనివాసులు, విశాలాంధ్ర రఘునాథరెడ్డి, మనం ఆదినారాయణ, ఉన్న మాట మనోహర్, ఎంఐ టివి బాబా, ఈ సీమ మధు, ఈ వార్త నరసింహమూర్తిలు పాల్గొన్నారు.

టీడీపీ జెండా ఎగురవేయడమే మన లక్ష్యం

విశాలాంధ్ర - ధర్మవరం : ధర్మవరంలో టిడిపి జెండా ఎగరవేయడమే మన లక్ష్యమని నియోజకవర్గ టిడిపి ఇన్చార్జ్ పరిటాల శ్రీరామ్ పేర్కొన్నారు. ఈ సందర్భంగా పార్టీ కార్యాలయంలో శుక్రవారం రూరల్ మండల నాయకులతో వారు సమావేశాన్ని నిర్వహించారు. అనంతరం పరిటాల శ్రీరామ్ మాట్లాడుతూ ఎన్ని ఇబ్బందులు వచ్చినా చాలామంది పార్టీని లేదని, ఇది నాకెంతో కొండంత బలాన్ని ఇచ్చిందని, చంద్రబాబు నాయుడు మినీ మేనిఫెస్టోను ప్రజల్లోకి తీసుకెళ్లే బాధ్యత సెక్షన్ ఇంచార్జ్ లదేనని వారు పిలుపునిచ్చారు. తతస్తులంతా టిడిపి వైపే చూస్తున్నారని వారిపై ప్రత్యేక దృష్టి సారించాలని తెలిపారు. టిడిపిలో ఉండే నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, శ్రేయోభిలాషులు అందరూ కూడా ఒకే లక్ష్యంతో ముందుకు వెళ్లినప్పుడు, విజయం సాధ్యమవుతుందని తెలిపారు. ఇందులో భాగంగానే పరిటాల శ్రీరామ్ దిశా నిర్దేశాలు వివరించారు. గ్రామాలలో 50 ఏళ్లకు ఒకరు చొప్పున నియమతులైన సెక్షన్ ఇన్చార్జిలకు కొన్ని సూచనలు కూడా వారు ఇవ్వడం జరిగింది. మేనిఫెస్టోలో చెప్పిన పథకాలు అన్ని వర్గాలను ఆకర్షించే విధంగా ఉన్నాయని ఇందులో మహాశక్తి పేరుతో మహిళలకు,విద్యార్థులకు, గృహిణులకు, ప్రతి ఆడబిడ్డకు నిధి, తల్లికి వందనం, దీపం పథకం, ఉచిత బస్సు ప్రయాణం, యువగలం నిధి పేరుతో ప్రతి నిరుద్యోగికి నెలకు 3000 రూపాయలు, 20 లక్షల ఉద్యోగాలు అన్న పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని తెలిపారు. కరపత్రాల ద్వారా టిడిపి యొక్క సమాచారాన్ని అందరికీ తెలియజేయాలని తెలిపారు. నాయకులు, కార్యకర్తలు, ఎన్ని ఒత్తిళ్ల వచ్చినా, కేసులు వెంటాడిన పార్టీ జెండా మాత్రం పక్కన పెట్టలేదని, ఇది నాకెంతో కొండంత ధైర్యాన్ని ఇచ్చిందని, వారిని కూడా ఎప్పటికీ మర్చిపోనని తెలిపారు. అదేవిధంగా పార్టీ సభ్యత్వాన్ని కూడా పెంచాల్సిన అవసరం ఎంతైనా ఉందని వారు తెలిపారు. టిడిపి సానుభూతిపరులు ఓట్లు తొలగిస్తున్నారని, వారి పట్ల ప్రత్యేక జాగ్రత్తలు తీసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ మేకల రామాంజనేయులు, నాయకులు మహేష్ చౌదరి, చిగిచెర్ల ఓబిరెడ్డి, గోట్లూరు శీన, విజయ సారథి, చిట్ర రామ్మోహన్, జనగం నరసింహులు, రాంపురం శీనా, గుత్తా సూరి, చిన్నూరు విజయ చౌదరి, చిన్నూరు భాస్కర్ చౌదరి తదితరులు పాల్గొన్నారు.

ఉపాధ్యాయులకు సన్మానం

విశాలాంధ్ర-ఎన్పికుంట : మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల నంబుల పూలకుంటలో విధులు నిర్వహిస్తూ బదిలీలో భాగంగా నూతన పాఠశాలలకు వెళ్లిన శ్రీనివాసులు, షామీవుల్లా, సాయి లీల మరియు ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడు తిరుపాల్ నాయక్ లను శుక్రవారం మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల సిబ్బంది ఘనంగా సన్మానించడం జరిగింది. మండల విద్యాశాఖ అధికారి గోపాల్ నాయక్ మాట్లాడుతూ బదిలీలు వృత్తిలో భాగమని పాఠశాలలో సుదీర్ఘకాలంగా పనిచేసి బదిలీపై వెళ్లిన ఉపాధ్యాయుల సేవలను కొనియాడారు. ఎస్టియు రాష్ట్ర ఉపాధ్యక్షులు హరి ప్రసాద్ రెడ్డి, జిల్లా గౌరవాధ్యక్షులు రామాంజనేయులు యాదవ్, జిల్లా కౌన్సిలర్ వెంకటేశ్వర్లు, మురళి, షరీఫ్ పాఠశాల సిబ్బంది రామ్మోహన్ ,లాలూసాబ్ పాల్గొన్నారు.

అభివృద్ధి పనులపై రివ్యూ సమావేశం

విశాలాంధ్ర-హిందూపురం: మున్సిపల్ కార్యాలయంలో పురం అభివృద్ధి పనులపై రివ్యూ సమావేశం శుక్రవారం చైర్ పర్సన్ ఇంద్రజా ఆధ్వర్యంలో నిర్వహించారు. పట్టణ పరిధిలోని అభివృద్ధి పనులను నిర్లక్ష్యం చేయకుండా వెంటనే, పెండింగ్లో ఉన్న పనులను పూర్తి చేయాలని మున్సిపల్ చైర్ పర్సన్ ఇంద్రజ అధికారులకు తెలియజేశారు. పురపాలక సంఘం కమిషనర్ ప్రమోద్ కుమార్, వైస్ చైర్మన్ లు, బలరామిరెడ్డి, జబీవుల్లా కౌన్సిలర్లు, మున్సిపల్ అధికారులు, కాంట్రాక్టర్లు, పాల్గొన్నారు.

చౌడేశ్వరి దేవికి ప్రత్యేక పూజలు

విశాలాంధ్ర-ధర్మవరం: పట్టణంలోని 16వ వార్డులో చౌడేశ్వరి దేవి

కట్ట నిర్మాణం చేసిన సందర్భంగా శుక్రవారం మున్సిపల్ చైర్మన్ కాచర్ల లక్ష్మి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ధర్మవరం మున్సిపాలిటీ చక్కటి అభివృద్ధి సాధించాలని, పట్టణ ప్రజలు సుఖశాంతులతో ఉండాలని, వారు పూజలు చేయించడం జరిగిందని తెలిపారు. 16వ వార్డు మున్సిపల్ కౌన్సిలర్ కేత లోకేష్ ఆధ్వర్యంలో నిర్వహించారు. తదుపరి అవార్డు మహిళలు మున్సిపల్ చైర్మన్ లక్ష్మీని ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఆ వార్డు మహిళలు, పెద్దలు, పిల్లలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

మసీదుకు విరాళం...దాతల దాతృత్వం

విశాలాంధ్ర-ధర్మవరం: పట్టణంలోని శివానగర్లో గల మసీదు తో

పాటు మదరస అభివృద్ధి కొరకు పట్టణంలోని చేనేత ప్రముఖులు ఆరవ వార్డ్ వైఎస్ఆర్సిపి పార్టీ ఇంచార్జ్ కాచర్ల అంజి నేత 25వేల రూపాయలు, సిద్ధి రాజేష్ నేత 25వేల రూపాయలు, చింతా బాలకృష్ణ నేత 25వేల రూపాయలు ఆర్థిక సహాయాన్ని మసీదు కమిటీ కు శుక్రవారం రోజున మసీదులో అందజేశారు. ఈ సందర్భంగా చేనేత ప్రముఖులు మాట్లాడుతూ మదరస పేరిటన ఎంతోమంది ముస్లిం విద్యార్థులు మదరసాను అభ్యసిస్తున్నారని, వీరికి వసతి సౌకర్యాలు కొంతవరకు లేకపోవడంతో ఇబ్బందులు పడుతున్నారన్న విజ్ఞప్తి మేరకు,ఈ ఆర్థిక సహాయమును అందించడం జరిగిందని వారు తెలిపారు. తదుపరి మసీదు కమిటీ నిర్వాహకులు చేనేత ప్రముఖులకు ప్రత్యేక కృతజ్ఞతలను తెలియజేశారు.

గుర్తు తెలియని వ్యక్తి రైలు కింద పడి మృతి

విశాలాంధ్ర-ధర్మవరం: పట్టణంలోని రేగాటిపల్లి రైల్వే గేట్ సమీపంలో పార్థసారథి నగర్ దుర్గా నగర్ ల మధ్య 40 సంవత్సరాలు వయసుగల ఒక మగ వ్యక్తి శుక్రవారం ఉదయం కిందపడి మృతి చెందడం జరిగిందని జి ఆర్ పి. హెడ్ కానిస్టేబుల్ ఎర్రి స్వామి కానిస్టేబుల్ విజయ్ కుమార్ తెలిపారు.వారు మాట్లాడుతూ సమాచారం అందుకున్న తాము మృతదేహం వద్ద చేరుకొని వ్యక్తి వివరాలు ఏమైనా తెలుస్తాయా అని విచారణ చేపట్టగా, ఎటువంటి గుర్తింపు కార్డులు లేవని తెలిపారు. ఎడమ చేతికి తెలుగులో పుష్ప అను పచ్చబొట్టు ఉన్నదని, బట్టలు వైట్ షర్ట్ బ్లాక్ పవర్స్ డిజైన్, సిమెంట్ కలర్ సిమెంట్ కలర్ లుంగీ ఉన్నదని తెలిపారు. అంగీ పైన ఎల్పీ సర్కిల్ శివ టైలర్స్ అని కాలర్ మార్కు ఉన్నదని తెలిపారు. ధర్మవరం పట్టణ వాసిగా తాము అభిప్రాయపడుతున్నామని, ఎవరికైనా ఈ మృతదేహం యొక్క వివరాలు తెలిసిన యెడల ఫోన్ నెంబర్ 9441238182 సంప్రదించాలని తెలిపారు. సచివాలయంలో కూడా సమాచారాన్ని అందిస్తూ,, వివిధ వాట్సాప్ లలో కూడా మృతుని యొక్క ఫోటోలు పంపించడం జరిగిందన్నారు. తదుపరి కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేపట్టారు. ఇది ఆత్మహత్యనా? లేదా ప్రమాదవశాత్తు జరిగిందా? అన్న కోణంలో దర్యాప్తును చేపట్టామని హిందూపురం జి ఆర్ పి పోలీసులు తెలిపారు.

సెంట్రల్ యూనివర్సిటీ పనులు వేగవంతం చేయండి

విశాలాంధ్ర బ్యూరో - అనంతపురం : జిల్లా పరిధిలోని బుక్కరాయసముద్రం మండలం జంతలూరు గ్రామ సమీపంలో నిర్మిస్తున్న కేంద్రీయ విశ్వవిద్యాలయ ప్రాంతాన్ని జిల్లా కలెక్టర్ గౌతమి శుక్రవారం సందర్శించారు. ఆ ప్రాంతంలో జరుగుతున్న వివిధ నిర్మాణాల పనులను ఆమె పరిశీలించారు. సెంట్రల్ యూనివర్సిటీ భూములకు సంబంధించి ఎటువంటి ఇబ్బందులు లేకుండా నిర్మాణపు పనులను వేగవంతం చేయాలని సంబంధిత శాఖ అధికారులను ఆదేశించారు.మొదటి దశలో భాగంగా హాస్టల్ భవనాలు,అకాడమిక్ బిల్డింగ్ ,ఎస్టేట్ కార్యాలయం తదితర నిర్మాణాలపై సిపిడబ్ల్యుడి ఈఈ శ్రీనివాసులు, ప్రొఫెసర్ హనుమాన్ కెనడి, యూనివర్సిటీ డీన్ ఇంచార్జ్ ప్రొఫెసర్ రామిరెడ్డి తో కలిసి 491.30. ఎకరాలలో నిర్మిస్తున్న ఆయా పనుల వివరాలను తెలుసుకుంటూ లాండ్ మ్యాప్ ను క్షుణ్ణంగా పరిశీలించారు.యూనివర్సిటీ కి కేటాయించిన సర్వే నంబర్లలో ఉపాధి హామీ పనులను చేపట్టకూడదని, భూమి హద్దులకు సంబంధించి మరోసారి పరిశీలన చర్యలు చేపట్టాలని ఆర్ డి ఓ మధుసూదన్, తాహసిల్దార్ రమాదేవి,ఎంపీడీవో విజయభాస్కర్, సర్వేయర్ రఘునాథ్ లను జిల్లా కలెక్టర్ ఆదేశించారు. రెవెన్యూ రికార్డులను ఎప్పటికప్పుడు అప్లోడ్ చేయాలని ,సర్వే మ్యూటేషన్ తదితర వివరాలను తమకు సమర్పించాలని తెలిపారు. నిర్మాణ పనుల్లో చుట్టుపక్కల గ్రామస్తులకు, రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా పనులు చేపట్టాలని సంభందిత అధికారులకు కలెక్టర్ సూచించారు.

పారదర్శక పాలనంటే వైసీపీ పాలన

విశాలాంధ్ర-గోరంట్ల: ప్రజా సంక్షేమం కోసమే గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహిస్తు న్నట్లు, జగనన్న మూడున్నర ఏళ్ళ పాలనలో రాష్ట్రంలోని ప్రతి గడపలో అర్హతల ప్రకారం సంక్షేమ ఫలాలు లభించాయని ఎమ్మెల్యే శంకర్నారాయణ పేర్కొన్నారు. శుక్రవారం మండల పరిధిలోని లోని గంగంపల్లి పంచాయతీ పరిధిలోని గంగంపల్లి దాసిరిపల్లి తండా లో సర్పంచ్ సుశీల వెంకట కృష్టారెడ్డి, ఉప సర్పంచ్ కళాబాయి, ఎంపీటీసీ వెంకట రంగారెడ్డి, నాగభూషణ్ రెడ్డి, వాసుదేవరెడ్డి, దివాకర్ రెడ్డి, వెంకట శివారెడ్డి, శంకర్ రెడ్డి, చికెన్ సెంటర్ భాష, మధుసూదన్ రెడ్డి ,మోహన్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, కృష్టారెడ్డి.కొండ్రెడ్డిపల్లి కేశవరెడ్డి మండల ప్రజా ప్రతినిధులు ఎంపీపీ ప్రమీల మూర్తి, సెంట్రల్ బ్యాంక్ డైరెక్టర్ పాటూరి శంకర్ రెడ్డి,షేక్ కార్పొరేషన్ డైరెక్టర్ ఫక్రుద్దీన్, జిల్లా కోఆప్షన్ సభ్యులు డాక్టర్ భాషా, తదితర వైసిపి నాయకులతో కలిసి శ్రీ సత్య సాయి జిల్లా వైఎస్ఆర్సిపి అధ్యక్షులు పెనుగొండ అసెంబ్లీ నియోజకవర్గం ఎమ్మెల్యే మాలగుండ్ల శంకర్ నారాయణ గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గోరంట్ల ఉప సర్పంచ్ రాజారెడ్డి, కురువ సత్తి, సర్పంచులు గంగప్ప, శ్రీరాములు, మణి శివ శంకర్ రెడ్డి,సామలపల్లి రాము పట్టణ కన్వీనర్ ధనుంజయ రెడ్డి, మండల సర్పంచులు ఎంపీటీసీలు, వార్డ్ మెంబర్లు, వైసీపీ నాయకులు, కార్యకర్తలు, గంగంపల్లి పంచాయతీ వాలంటీర్లు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

మృతురాలి కుటుంబాన్ని ఆదుకుంటాం

విశాలాంధ్ర - కొత్తచెరువు : ఇటీవల జరిగిన రోడ్డు ప్రమాదంలో కొత్తచెరువు చెందిన రమణమ్మ మృతి చందగా భర్త సురేందర్ కి కూతురు ప్రియాంక కి తీవ్ర గాయాలయ్యాయి. వీరి కుటుంబాన్ని మాజీ మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డి శుక్రవారం పరామర్శించారు. కుటుంబ సభ్యులైన నాగభూషన్ను ఆయన పరామర్శించి రోడ్డు ప్రమాదానికి కల కారణాలు అడిగి తెలుసుకున్నారు. 20వేల రూపాయల ఆర్థిక సహాయాన్ని వారికి అందజేశారు బెంగళూరు ప్రైవేటు ఆసుపత్రిలో ఐసీయూలో చికిత్స పొందుతున్న సురేంద్ర ప్రియాంకాలకు మెరుగైన వైద్యం అందించాలని ఫోన్ ద్వారా అక్కడ ఉన్న డాక్టర్లను ఆయన కోరారు. వీరికి హాస్పిటల్ ఫీజులో రాయితీ కల్పించాలని వారికి తెలిపారు. వీరి కుటుంబాన్ని అన్ని విధాల ఆదుకుంటామని, ధైర్యంగా ఉండాలని వారికి సూచించారు.ఈ కార్యక్రమంలో టిడిపి జిల్లా అధికార ప్రతినిధి ఎస్ శ్రీనివాసులు, జిల్లా కార్యదర్శి సామకోటి ఆదినారాయణ, మండల కన్వీనర్ రామకృష్ణ, టౌన్ కన్వీనర్ వలిపి శ్రీనివాసులు, టిడిపి నాయకులు రిటైర్డ్ టీచర్ నాగేందర్ ప్రసాద్, బోయ రాజు, శివప్రసాద్, ప్రభాకర, సుధాకర్, కిరణ్ పాల్గొన్నారు.

గ్రామపంచాయతీలో చెట్లుని పెంచండి

విశాలాంధ్ర-కొత్తచెరువు: కొత్తచెరువు మేజర్ గ్రామపంచాయతీలో చెట్లను పెంచి పచ్చదన అభివృద్ధికి కృషి చేయాలని గ్రామ సర్పంచ్ రాధా నాగరాజుని పర్యావరణవేత్త భాస్కర్ నాయుడు కోరారు. శుక్రవారం గ్రామపంచాయతీ కార్యాలయంలో వారికి వినతి పత్రం అందజేశారు. ప్రభుత్వ నిబంధన మేరకు గ్రామపంచాయతీలో 10% నిధులు చెట్లు పెంపకానికి ఖర్చు చేయాలని సూచించారు. ప్రభుత్వ స్థలాల్లోనూ పాఠశాలలు కళాశాలల ఆవరణములో ఈ చెట్టును నాటి పచ్చదానానికి కృషి చేయాలన్నారు. ఈ చెట్లను పెంచడం ద్వారా పర్యావరణ పరిరక్షణను కాపాడుకోవచ్చు అన్నారు. కావున ప్రతి ఒక్కరు ఇందుకు కృషి చేయాలని ఆయన కోరారు. టి హెూటల్ రాము, మంజునాథ్, కేసప్ప పాల్గొన్నారు.

చెరువు సుందరకరణ అయ్యేనా

విశాలాంధ్ర - బుక్కపట్నం : ఉమ్మడి జిల్లాలోని అతిపెద్ద చెరువు అయినా

బుక్కపట్నం చెరువు సుందికరణ అయ్యేనా అని టిడిపి అధికార ప్రతినిధి సాముకోటి ఆదినారాయణ పేర్కొన్నారు. జిల్లాలోని అది పెద్ద చెరువు అయినా బుక్కపట్నం చెరువును రిజర్వాయర్ గా మారుస్తామని ప్రభుత్వాల హామీ ఇచ్చారు. తప్ప ఇంతవరకు హామీ నెరవేర్లేదని అదేవిధంగా బుక్కపట్నం కొత్తచెరువు కల్పి రింగ్ రోడ్డు కల్పిస్తామని వైసిపి ప్రభుత్వం హామీ ఇచ్చిందని ఇంతవరకు అహామీ నిర్వహించలేదని ఎద్దేవా చేశారు. ఇప్పటికైనా వైసిపి ప్రభుత్వం ఇచ్చిన హామీలు నెరవేర్చి బుక్కపట్నం చెరువును సుందరి కన్నా పనులు చేపట్టి పర్యాటకులను ఆహ్లా దించే విధంగా చర్యలు చేపట్టి జిల్లాలోని అతి పెద్ద చెరువు అయినా బుక్కపట్నం చెరువును పరాటక కేంద్రంగా అభివృద్ధి చేయాలని టిడిపి ప్రభుత్వం డిమాండ్ చేస్తుందని ఆయన తెలిపారు.

విద్యాసామాగ్రి పంపిణీ

విశాలాంధ్ర-బత్తలపల్లి: విద్యార్థులకు విద్యాసామాగ్రిని పంపిణీ చేశారు. మండలం పరిధిలోని వేల్పుమడుగు గ్రామంలో ఉన్న ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న విద్యార్థులకు రాష్ట్ర ప్రభుత్వం ఉచితంగా అందించిన విద్యా సామాగ్రిని స్థానిక ప్రధానోపాధ్యాయురాలు విజయవాణి అధ్యక్షతన ఏర్పాటు చేసిన కార్యక్రమానికి స్థానిక సర్పంచ్ అక్కిం దామోదర, ఉపసర్పంచ్ చెన్నకృష్ణారెడ్డి, వైయస్సార్ విద్యార్థి విభాగం నాయకుడు నరేందర్ రెడ్డి, ముఖ్య అతిథులుగా పాల్గొని విద్యార్థులకు పంపిణీ కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయుడు రామాచారి, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

అనంత ఆణిముత్యాలకు సన్మానం

విశాలాంధ్ర-పెనుకొండ: పెనుకొండ నియోజకవర్గం నందు 5మండలాలకు సంబంధించిన ప్రభుత్వ పాఠశాలల్లో నందు మరియు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నందు మరియు జూనియర్ కళాశాలలో చదువుతున్న విద్యార్థిని విద్యార్థులకు మండల స్థాయిలో ప్రభుత్వ పాఠశాలలు చదువుతున్న విద్యార్థులకు ఎక్కువ మార్కుల వచ్చిన వారిని శుక్రవారం నియోజకవర్గస్థాయిలో ఎమ్మెల్యే మాలగుండ్ల శంకర్ నారాయణ ఆధ్వర్యంలో సన్మానించడం జరిగింది. ఈ కార్యక్రమాన్ని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల సెంట్రల్ స్కూల్ నందు ఎంఈఓ గంగప్ప అధ్యక్షతన నిర్వహించడం జరిగింది. సెంట్రల్ పాఠశాల ప్రధానోపాధ్యాయులు కవిత ఆధ్వర్యంలో కార్యక్రమాన్ని నిర్వహించారు. పదవ తరగతి నందు ఎక్కువ మార్కులు సాధించిన ఇలాహీ 590 మార్కులు, నరసింహనాయుడు 528 మార్కులు, లక్ష్మీ వసంత 587 మార్కులు సాధించిన వారిని మరియు ఇంటర్ పబ్లిక్ ఎగ్జామినేషన్ నందు అత్యధిక మార్కుల సాధించిన సంతోష్ 989 మార్కులు, అచ్చితానంద నాయక్ 976 మార్కులు, రామ్ చరణ్ తేజ్ 957 మార్కులు, వంశీకృష్ణ 646 మార్కులు, సాధించిన వారిని ఘనంగా సత్కరిస్తూ వారి తల్లిదండ్రులు కూడా ఎమ్మెల్యే సత్కరించారు. ముఖ్యఅతిథిగా విచ్చేసిన ఎమ్మెల్యే మాట్లాడుతూ జగనన్న ప్రభుత్వ పాఠశాలను మెరుగుపరచాలని ఉద్దేశంతో అనేక మౌలిక వసతులు కల్పించడానికి నాడు నేడు ప్రోగ్రాం కల్పిస్తూ అలాగే ప్రభుత్వ పాఠశాలలో అత్యధిక మార్కుల సాధించిన విద్యార్థిని విద్యార్థులను సన్మానించడం ద్వారా మరింత ప్రత్యేకంగా ప్రభుత్వ పాఠశాల నందు పేద విద్యార్థుల మంచి మార్కులు సాధించడానికి ఎంతగానో దోహదపడుతుందని, కావున ప్రభుత్వ పాఠశాలను మెరుగుపరచడానికి పాఠశాలలను తీర్చిదిద్దడానికి జగన్మోహన్ రెడ్డి కృషి చేస్తున్నారని ఆయన తెలుపుతూ విద్యార్థులను ఘనంగా సన్మానించారు.ఎంఈఓ గంగప్ప, ఆంజనేయం నాయక్, ప్రధానోపాధ్యాయులు కవిత, నగర పంచాయతీ అధ్యక్షులు ఉమర్, ఎంపీపీ గీత రామ్మోహన్ రెడ్డి, జెడ్పిటిసి శ్రీరాములు, కౌన్సిలర్లు ఇతర ప్రజాప్రతినిధులు, వైఎస్ఆర్సిపి నాయకులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ఎన్టీఆర్ ఆరోగ్య రథం వైద్య శిబిరం

విశాలాంధ్ర-చిలమత్తూరు రూరల్: హిందూపురం నియోజకవర్గం చిలమత్తూరు మండల పరిధిలోని దిగువపల్లి తండా పంచాయతీ లోని అంజని తాండ గ్రామంలో శుక్రవారం ఎన్టీఆర్ ఆరోగ్య రథం వైద్య శిబిరం ఏర్పాటు చేశారు. హిందూపురం నియోజకవర్గం ప్రజల కోసం ఎమ్మెల్యే బాలకృష్ణ ఎనలేని సేవలు అందిస్తున్నారని టిడిపి నాయకులు కొనియాడారు. ఎన్టీఆర్ ఆరోగ్య రథం వైద్యాధికారి డాక్టర్ కిరణ్ కుమార్ మాట్లాడుతూ మా వైద్య సిబ్బంది చేత ఆరోగ్య పరీక్షలు తలనొప్పి, కీళ్ల నొప్పులు, ఒళ్ళు నొప్పులు, దగ్గు, జలుబు, జ్వరాలు, తదితర రోగాలకు చికిత్స అందించి మందులు పంపిణీ చేశారు. బి.చంద్ర నాయక్, శ్రీ రామ్ నాయక్,బాలాజీ నాయక్,వెంకట్రామ్ నాయక్ దిగువపల్లి తండా ప్రజలు,నాయకులు పాల్గొన్నారు.

అంకిత భావానికి నిదర్శనం ఆనంద తీర్థ

విశాలాంధ్ర-హిందూపురం: వృత్తి పట్ల ప్రత్యేక న్యాయమూర్తి ఆనంద

తీర్థ అంకితభావంతో పనిచేశారని, అదనపు జిల్లా జడ్జి కంపల్లె శైలజ పేర్కొన్నారు. ఆనంద్ తీర్థ పదవీ విరమణ సందర్భంగా శుక్రవారం ఏర్పాటుచేసిన కార్యక్రమంలో, ఏ డి జె ఆనంద తీర్థ సేవలను కొనియాడారు. గత పది ఏళ్లుగా ఆనంద తీర్థ ప్రత్యేక న్యాయమూర్తిగా తన వంతు విధులను అంకితభావంతో నిర్వహించారని తెలిపారు. అనంతరం ప్రత్యేక న్యాయమూర్తి ఆనంద తీర్థ వృత్తిలో తనకు అందరూ ఎంతో సహకారం అందించారని పేర్కొన్నారు. ఏ డి జె తో పాటు కోర్టు ఉద్యోగులు శుక్రవారం శాలువాలలతో పూలమాలలుతో ఘనంగా సన్మానించారు. అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ ఆనందరావు, సూపరిడెంట్ వెంకటేష్, బార్ అసోసియేషన్ ప్రతినిధులు నాగరాజు, సిద్ధూ, హిదయతుల్లా తదితరులు పాల్గొన్నారు.

నూతన ఎఒగా రమణా చారి

విశాలాంధ్ర-అమడగూరు: మండల కేంద్రంలోని వ్యవసాయ కార్యాలయంలో శుక్రవారం మండల వ్యవసాయ అధికారి రమణ చారి నూతనంగా బాధ్యతలను చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గతంలో కదిరి హబ్ మారనింగ్ ఆర్.బి.కె లో విధులు నిర్వహిస్తూ సాధారణ బదిలీలలో భాగంగా ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు అమడగూరు మండలానికి బదిలీ కావడం జరిగిందని, గతంలో ఇక్కడ విధులు నిర్వహిస్తున్న, ఎ. ఒ. వీర జోష్న ఆర్.బి.కె కదిరికి బదిలీ కావడం జరిగిందని ఆయన తెలిపారు.మండల రైతులకు అందుబాటులో ఉండి వారి సమస్యలను పరిష్కరిస్తానని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో అగ్రికల్చరల్ సిబ్బంది ఆయనకు స్వాగతం పలికి పూలమాలలతో సత్కరించారు.

విద్యార్థులు అభ్యున్నతే వైసీపీ ధేయ్యం

విశాలాంధ్ర-నల్లచెరువు: విద్యార్థులు అభ్యున్నతే జగనన్న ధేయ్యం అని ఎంపీపీ రమణారెడ్డి తెలిపారు. జిల్లా పరిషత్ ఉన్నతపాఠశాల యందు శుక్రవారం జగనన్న ఆణిముత్యాలుకు ఎంపికైన విద్యార్థులకు బహుమతులను ఎంపీపీ రమణారెడ్డి అందజేసారు. ఈ సందర్భంగా ఎంపీపీ మాట్లాడుతూ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి చొరవతో ప్రతి ఏడాది ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు ప్రోత్సాహకంగా మండల వ్యాప్తంగా జగనన్న ఆణిముత్యాలు నందు ఎంపికైన 3 మంది విద్యార్థులకు మొదట అభినందనలు తెలియజేశారు. మండల విద్యాధికారి తిరుపాల్ నాయక్, సర్పంచ్ పంచరత్నమ్మ, కమిటీ మధార్వలి, ప్రజా ప్రతినిధిలు భాస్కర్ రెడ్డి, నారాయణ స్వామి, అధిముర్తి తదితరులు పాల్గొన్నారు.

సేవ చేయుట దైవ సేవతో సమానం

విశాలాంధ్ర-ధర్మవరం: మానవ సేవ చేయుటయే దైవ సేవతో సమానమని శ్రీ సత్య సాయి సేవా సమితి నిర్వాహకులు తెలిపారు. ఈ సందర్భంగా శుక్రవారం పట్టణంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో 360 మందికి భోజనపు ప్యాకెట్లను, గర్భిణీ స్త్రీలకు స్వీట్లు ను, ప్రభుత్వ ఆసుపత్రి వైద్యులు,నర్సుల చేతులమీదుగా వారు అందజేశారు. తొలుత పుట్టపర్తి సాయిబాబా చిత్రపటానికి పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా నిర్వాహకులు మాట్లాడుతూ నేడు కీర్తిశేషులు దాసరి తుల సమ్మ, వెంకటస్వామి దాతలు యొక్క కుటుంబ సభ్యులచే ఈ కార్యక్రమం నిర్వహణ చేయడం మాకెంతో సంతోషంగా ఉందని వారు తెలిపారు.ప్రభుత్వ ఆసుపత్రి సూపర్డెంట్ పద్మలత మాట్లాడుతూ ఇటువంటి కార్యక్రమాలు సత్య సాయి సేవ సమితి చేయడం నిజంగా సంతోష దాయకమని, దూర ప్రాంతాల నుంచి ఎంతోమంది పేదల ఆకలిని చేర్చడం దైవ సేవతో సమానమని వారు తెలిపారు. తదుపరి సత్య సాయి సేవా సమితి వారికి ఆసుపత్రి తరఫున కృతజ్ఞతలు తెలిపారు. సేవాదళ్ సభ్యులు 27 మంది పాల్గొన్నారు.

మస్తాన్ వలి దర్గా నూతన కమిటీ ఎన్నిక

విశాలాంధ్ర-కొత్తచెరువు: కొత్తచెరువులోని మస్తాన్వలి దర్గా నూతన కమిటీని శుక్రవారం ఎన్నుకున్నారు. షాదీ మహల్లో షాదీ మహల్ చైర్మన్ జాకీర్ ఆధ్వర్యంలో సమావేశాన్ని నిర్వహించారు. దర్గా అధ్యక్షునిగా అజీజిల్ రెహమాన్, వైస్ ప్రెసిడెంట్గా అస్లాం భాష, సెక్రటరీగా మహమ్మద్ ఇసాక్, పదిమంది ఈసీ మెంబర్లను ఎన్నుకున్నారు. ఇందుకు సహకరించిన సత్యసాయి జిల్లా వర్ఫ్ బోర్డ్ చైర్మన్ నూరుల్లాకు కృతజ్ఞతలు తెలిపారు.